"ఓ తమరేనా?" అంటూ పరిహాసంగా చేతులుకట్టుకు, స్తంభాన్నాను కుని నిల్చుంది రాధ. మాధవరావు మనస్సులో చీమకుట్టినట్లయింది.

ఉస్సురుమని నిట్టూర్చి రైలు కదిలింది.

కిటికీ చెంతనున్న కొడుకు నుద్దేశించి తండ్రి ఇలా అన్నాడు· "అబ్బాయ్! నే చెప్పిన సంగతులన్నీ జ్ఞాపకం వుంచుకుని, బాధ్యత ఎరిగి ప్రవర్తించు జరిగే వాటిని అప్పుడప్పుడూ ఉత్తరంలో తెలియపరచు! అంతే గాని, విపరీతానికి చోటివ్వకు! ఉంటాను...."

"అలాగే నాన్నా!" అని మందహాసం చేశాడు కొడుకు.

కదిలిన రైలు నడిచింది ....పరుగెత్తింది... వేగంగా పరుగెత్తింది.. ..

ప్లాటుఫారంమీద నిల్చుని—కనుదూరమయ్యే రైలును కన్నార్పకుండా చూస్తూ ఉండిపోయాడు—తండ్రి.

* * *

"ఒరేయ్ మాధవ్!... ఓ సంతోషమైన వార్త!"— గదిలోకి జొరబడుతూనే అన్నాడు గిరీశం.... .

కాలేజీకి వెళ్ళడానికి తయారవుతున్న మాధవ రావు "ఎవరికి?— నీకా లేక నాకా?" అని ప్రశ్నించాడు

"నీకేనోయ్!"

"ఏమిటే విషయం?"

"నీకోసం ప్రత్యేక గది కావాలంటూ చాలా రోజుల నుంచీ ప్రయత్నం చేస్తున్నావుగదా! నీ ప్రయత్నం ఫలించకపోయినా, నీ కోరిక తీర్చగల మార్గాన్ని నేను కనిపెట్టాను"

"చంపక చంపుతున్నావుగానీ, చెప్పి ఏడవరాదూ"

"అయితే చెప్పను.. ...."

"అంతకే కోపమా? బాబ్బాబు! నా తండ్రివి గదూ! చెప్పవూ?"

"అలా రా దారికి!...నీకోసం గది చూసొచ్చాను..."

"ఎక్కడ?"

"ఒకచోట ....అన్నీ వివరాలు గూడా తెలుసు





ఉన్నాను. పెళ్ళి పోవడమే తరువాయి....."

"ఇప్పుడేవెళ్ళి కనుక్కుని అద్దాయన్నా అడి గొచ్చేద్దాం.. లేకపోతే—చేయి జారిపోవచ్చు...

"అలాంటి భయమేమీవద్దు సాయంత్రం కాలేజీ విడిచింతర్వాత ఇద్దరం కలిసే వెళ్దాం..!"

'నిశ్చయంగా?'

"ఈ గిరీశం చెప్పిన మాట తప్పుతాడనుకుంటున్నావా? ఇడియట్!"

"బాబ్బాబు! కొంచెము ఓంకొంచెం..... బయలుదేరుదామా?....."

"రైట్!..."

ఆ నాలుగు కాళ్ళూ బయటికి నడిచాయి.

* * *

అయినా గిరీశం కారణాంతరాలవల్ల అడిన మాట తప్పినట్టు ప్రవర్తించాడు. హఠాత్తుగా వాళ్ళ మామయ్య రోడ్డుమీద ప్రత్యక్షమవడం మూలంగా మాధవరావుతో తను రాలేనని విచారం వెలిబుచ్చాడు అలాగుండి ఒక మంచి చేశాడు. తను రాసిచ్చిన చీటి విరునామాను మాధవ రావుకు అందించి, ఆ చీటి పరిస్థితుల్ని సాక్షీకరించి, కొంతగా విశదీకరించి వెళ్ళి మాట్లాడుకొమ్మన్నాడు

సగం చాలి తృప్తిపడి—మాధవరావు బస్సు ప్రయాణంచేసి పెరంబూరు రైల్వే స్టేషను ప్రాంతం చేరుకునేసరికి—[illegible]గా చీకటి అల్లుకో ప్రారంభించింది విరునామాను చేతబట్టుకుని—నలుగుర్ని నోరు విప్పి అడిగి— ఆ చోటును కాదు తను చేరుకోదలచిన యింటిని పట్టుకున్నాడు మాధవరావు.

అది అట్టే పెద్ద యిల్లుకాదు...కాని, యింటి ముందువేపు పూలమొక్కలూ అవీ, రోడ్డు నానుకుని మేవెట్టూ మల్లెచెట్టూ అందంగా పెరిగి వున్నాయి ఆ యింటికి చిన్నపాటి దాబా వుంది. ఆ దాబామీద ముందువేపుగా గోడ వుంది ..అంతే గాని, ఆ యింటికి చెప్పుకోతగ్గ ప్రత్యేకతలేదు. కాని 'టులెట్ ఎ రూమ్' అని చిన్నపాటి బోర్డు అక్కడ వుండడం ప్రత్యేకత

నాలుగు నవరించుకొని—ముందు గేటుదాటి, ద్వారం సమీపించాడు మాధవరావు. ..లోపలినుండి రేడియో సంగీతం వినిపిస్తోంది ఆ యింట్లో మనిషి అలికిడి ఉన్నట్టు అనిపించలేదు

'సార్!' అని ఒక్కసారి మెల్లగా పిలిచాడు మాధవరావు....చప్పుడులేదు .. మళ్ళీ రెండోసారి ఇంకొంచం గట్టిగా పిలిచాడు. ఏ చప్పుడూ లేదు మూడోసారి పిలవబోయి నోరెత్తబోయిన మాధవరావు—అంతలో వెనక వాకిలినుండి వస్తున్న ఆ వనితని పరికించిచూసి—పెదాలు మూసుకున్నాడు.

మరెందుచేతనో ఆ వస్తున్న వనితని పరికించి చూస్తుండగానే—అతని హృదయం వేగంగా కొట్టుకోసాగింది 'పరికి' అని, తన అంతరాత్మ తనకు వినిపిస్తున్నట్టు అనిపించింది

కాని, విచిత్రం యేమిటంటే—వాకిలిలోని దీపపు వెలుగులో ఆ పరికిణీ వడలి ముఖం గుర్తించేసరికి ఆ చక్కటి గాలితోమా—అతని ముఖం ముసుగులుం మయమయింది వెర్రిబాదుకుని — నేను దిగి పారిపోవాలనిపించింది కూడా! కాని,

మాధవరావు ఆ ప్రయత్నంలోకి దిగకముందే

విషమంగా నవ్వింది......

మాధవరావు ఆమె వేపు సూటిగానైనా చూడలేక నీళ్ళు నమిలాడు

"హో తమరేనా?" అంటూ పరిహాసంగా చేతులు కట్టుకు, స్తంభాన్నానుకుని నిల్చుంది. "దారి తప్పి వచ్చినట్టున్నారు... ..ఏమిటీ విశేషం?"

"విశేషం. . .లేదు .. ..ఏమీ.....లేదు....ఇది, మీ యిల్లని... నాకు తెలీదు....." అనిన మాధవరావు మాటలు తడబడ్డాయి . .

"తీరా వచ్చి .. తెలియక వచ్చానని చెప్ప డంలో మీకు 'ఇది'గా లేదూ?"

మాధవరావు మనస్సులో చీమ కుట్టినట్ట యింది. నొచ్చుకున్నాడు. బాధ పడ్డాడు కొంత ఆవేశం కూడా కలిగింది

"మిస్ రాధా! ఎదురు చూడని చోటుకు వచ్చా నన్నమాట వాస్తవమే! కాని ఎవరి కోసమూ నే నిక్కడకు రాలేదు అక్కడున్న బోర్డును చూసి వచ్చాను ."

గదికోసం వచ్చారన్నమాట! బాగుంది కుంటి సాకు ఆ గది ఎవరికీ యివ్వదలుచుకోలేదు!"

"అలా అయితే మొదట ఆ బోర్డును తీసి అవ తల పారేయండి! " అని చిరాకుగా వెనుదిరిగి నడవబోయిన మాధవరావు—అప్పుడే లోపలినుండి రంగంలోకి వచ్చిన వితంతు స్త్రీని చూసి ఆగాడు కళ్ళద్దాల జోడు—విభూతి రేఖలూ—మధ్య రకం పచ్చటి శరీరం—ఆమెను నిమిషంపాటు రెప్పవాల్చ కుండా చూశాడతడు

"ఏమిటమ్మాయ్" ఎవరితో మట్లాడుతు న్నావూ?" ఆ వచ్చిన రాధ తల్లి ప్రశ్నించింది

"ఏమీలేదమ్మా! .. ఆయన గారికి డాబామీది గది అద్దెకు కావాలట! " అంది రాధ—ముఖంమీది శిరోజాలను వెనక్కు తోసుకుని మాధవరావు వేపు చురచురా చూస్తూ."

"అలాగా! లోపలికిరా బాబూ! మాట్లాడుకుందాం..ు అన్న ఆమె గొంతుకలోని చలనానికి మాధవరావు మనస్సు బాగా చల్లబడింది.

"అడ్డమైన వారికి—అద్దెకివ్వడం అంత మంచిదికాదమ్మా" అంది రాధ చురుగ్గా

"ఆ విషయం నేనూ ఎరుగుదును. .నువ్వూరుకో రాధా!" అని కూతురిని మందలించి—అతన్ని లోపలికి రమ్మని ఆహ్వానించింది—రాధ తల్లి—పార్వతమ్మ.

మాధవరావు పార్వతమ్మను వెంబడిస్తూ—స్తంభానికానుకుని నిల్చున్న రాధవేపు క్రీగంట చూశాడు.

"తరహా మడుసులు!" అని గొణిగింది రాధ

మాధవరావు చెవులు మూసుకున్నాడు.

తను చదువుకుంటున్న కాలేజీలోనే రాధ చదువు కుంటోంది ....రాధ బి. ఎ మొదటి సంవత్సరం చదువుతోంది. ...తను రెండవ సంవత్సరం చదువు తున్నాడు ఆమెను మిత్రులతో కలిసి వెళ్తున్న ప్పుడు తరుచూ చూసేవాడతను. అంతేగాక కాలేజీ కుర్రవాళ్ళకు రాధ మోహనరూపంమీద ఎంత మక్కువవుందో అంత భయం గూడా వుండేది. ఆమె ప్రవర్తనలో అంతకాఠిన్యం వుండేది. మితి మీరిన చనువు చూపబోయిన ఇద్దరి ముగ్గురి కుర్ర కుంకలకు చెంపపెట్టులను వడ్డించి—మంచి పాఠం నేర్పిన ఆమెను కాలేజీ విద్యార్థులు ఎవరూ మరచి పోలేరు .

పార్వతమ్మతో చనువుగా మాట్లాడి అద్దె గదిని తనకు కుదుర్చుకున్నాడు మాధవరావు. అడ్వాన్సు చెల్లించిన తర్వాత—తను రేపు గది చేరబోతు న్నట్టు చెప్పాడు పార్వతమ్మ తల వూపింది. పిదప మాటల సందర్భరీత్యా—తన స్వస్థలం చిత్తూరు అని చెప్పినప్పుడు పార్వతమ్మ ముఖంలో విశేషమైన మార్పు కనిపించింది......

"చిత్తూరులో పరంధామయ్యగారిని ఎరుగు దువా బాబూ?" అని హఠాత్తుగా ప్రశ్నించింది పార్వతమ్మ.

ఆ పేరుగల వ్యక్తితో తనకు ఆత్మీయత వున్నా,

> ఐదేండ్ల అమ్మాయి వచ్చి తల్లిని అడిగింది.
>
> "అమ్మా! నాన్నగారు ఎప్పుడూ నిన్ను కసురుకుంటూ వుంటా రెందుకే?"
>
> తల్లి: తిన్న దరక్క.
>
> కూతురు: "నాక్కైతే నేమో తిన్నది అరగ లేదని మందు పోస్తూ వుంటావు; మరి నాన్న కెందుకు పోయలేదు." అన్నది అమాయకంగా.
>
> డి. పాపయ్య (గుంతకల్లు)

మాధవరావు ఆ విషయం ఆమె వద్ద కనబరుచుకో లేకపోయాడు.....కాని—"ఆ పేరుగల ఆయన వున్న ట్లు నాకు తెలుసు.. ..కాని చూసి ఎరుగను . ఎందుకడుగుతున్నారు?" అని ప్రశ్నించాడు.

"ఆయన నాతోబుట్టువు....కొన్ని సంవత్సరా లకు నిరుడు మా యింటాయనకూ—ఆయ నకూ మధ్య జరిగిన మనస్పర్థల మూలంగా ఈనాటి వరకూ దూరపు వ్యక్తులుగానే వున్నాం....బాబూ! ఆయనకు ఒక కొడుకు గూడా వుంటున్నాడు....ఈ నాటికి నీలాగే పెద్దవాడై వుంటాడు....అతన్ని నువ్వెరుగుదువా?" అని ఆతురత నిండిన ఆందోళ నతో ప్రశ్నించింది పార్వతమ్మ.

మాధవరావు తన మనస్సును కుదుటపరుచు కున్నాడు "ఆ వివరాలన్నీ నాకు 'సరిగా' తెలియవు. . వీలయితే—మరోసారి వెళ్ళినప్పుడు కనుక్కొని వస్తాను ...మరిచాను . .అతని పేరేమిటో గూడా మీకు తెలీదా?"

పార్వతమ్మ నిట్టూర్చింది . "గుర్తులేదు...."

పార్వతమ్మను మరో పేరెట్టి పిలవాలని మాధవ రావు హృదయం ఆందోళన పడింది అయినా సమయం ఉచితమైంది గాదని ఓర్చుకున్నాడు. ఆమెవద్ద సెలవు తీసుకుని బయటికి నడవబోయి తమ సంభాషణలు వింటూ—అంత సేపూ వాకిలి గుమ్మం దగ్గరే నిల్చున్న రాధ వేపు చూశాడు

ఆమె అతన్ని చూసి ముఖం దింపుకుంది

ఈసారి ఆమె ప్రవర్తన మాధవరావుకు చిరాకు కలిగించలేదు. ఆవేశాన్ని కూడా తెప్పించలేదు సాను భూతి ఏర్పరిచింది

* * *

"మీ రిక్కడ నిలకడగావుంటే—కొన్ని నిబంధ నలు పాటించాలి"—గది తాళాలు అందివ్వబోయే ముందు మాధవరావును ఆదేశించింది రాధ.

"ఏమిటి?"

"ఒక రిద్దరు తప్పితే మిత్రుల ముఠా మీ గదిలో చేరకూడదు "

"ఓహో!"

"నో స్మోకింగ్"

"వాడుకలేదు"

"అల్లరి పనికిరాదు .."

"చిన్న పిల్లాడ్నికాను"

"తరుచూ మాకు అనవసరమైన ఇబ్బందులు కలిగించకూడదు "

"కొన్ని అవసరం ఏర్పడడం తప్పితే"

"అంటే?"

"ఆ అవసరాలేమిటో—నే నిప్పుడు చెప్పలేను..."

"తరహా మడుసులు!" అని ఉరిమింది రాధ—అతని చేతిలో తాళాలు పెడ్తూ

"థేంక్స్" అన్నాడు మాధవరావు

* * *

వాస్తవంలో మాధవరావు కులాసారాయుడుకాదు. హోటలు ఖర్చూ, సినిమా ఖర్చూ అట్టే ఉండ వత నికి చదువు మినహా, మరో బాధ్యత తన నెత్తి మీద వున్నట్టు—అతడు అతి జాగ్రత్తగా ప్రవ ర్తించసాగాడు అదృష్టఫలంకొద్దీ—పార్వతమ్మ యిం ట్లో తనకు గది లభించడం మరీ మంచిదయింది. అందువల్ల తన బాధ్యతలోని దృశ్యాలను అవలీలగా గుర్తించవచ్చని అతను ఉప్పొంగిపోయాడు

చదువు విషయంలో రాధ యెప్పుడూ అతన్ని ఏ విధమైన ఆదేశాన్నీ యాచించలేకపోయింది. ఒక యువకుడు తన యింట్లో అద్దెకుంటున్నా డన్న విషయాన్నే ఆమె బొత్తిగా కనబరుచుకో లేకపోయింది ఆమె ఎంత విముఖత చూపించ గల్గిందో అంతకంత సదభిప్రాయం ఆమెమీద యేర్పడ మొదలెట్టింది—మాధవరావుకు ఏనాటి కైనా ఒకనాటికి ఆమె అనురాగం పొందగలననే ఆశాభావం అతని హృదయంలో బలంగా నాటుకు పోయింది

వెలలు గడిచాయి .

ఆరోజు కాలేజీ విడిచిపెట్టింతర్వాత— మాధవ రావు మిత్రులతో కొంతసేపు గడిపి, తన గదికి చీకటిపడే వేళకు చేరుకోబోయాడు ఇంటిలో అడుగు పెట్టి డాబామెట్లు ఎక్కబోయిన సమయంలో—ఆ యింటిలోపలినుండి డాక్టరు రావడం గుర్తించాడు. మాధవరావుకు ఆశ్చర్యమేసింది డాక్టరు

వెనకే విచారవదనంతో వచ్చిన రాధ—డాక్టరును సాగనంపి లోపలికి వెళ్ళబోయి మెట్లమీద నిల్చున్న మాధవరావువేపు ఒకసారి చూసింది

మాధవరావు— "మిమ్మల్ని అనవసరంగా ఇబ్బంది పెడుతున్నందుకు క్షమించాలి డాక్టరు వచ్చి వెళుతున్నారెందుకో?" అని ప్రశ్నించాడు

"అమ్మకు గుండె నొప్పి " అని రెండు మాటలతో జవాబుచెప్పి, వెళ్ళిపోయింది రాధ

మాధవరావు ఆలోచించాడు .జబ్బుతోవున్న పార్వతమ్మను వెళ్ళి చూడడం ఉచితమా, లేక ఆలా చూడడంవల్ల రాధకు అనవసరమైన ఇబ్బందులను కలిగించడం ఉచితమా?

కాని మరో ఆత్మీయత అతన్ని హృదయాన్ని ఉద్రూత లూగించింది. మెల్లగా నడిచి యింట్లోకి ప్రవేశించాడు . మంచంమీద పడుకున్న పార్వతమ్మ అతన్ని కళ్ళు విప్పి చూడలేని స్థితిలో ఉండిపోయింది

"మీకు శ్రమ లేకపోతే—మీ తల్లిగారిని ఒక్కసారి చూడాలనుకుంటున్నాను " అన్నాడు మాధవరావు—పార్వతమ్మ చెంత కూర్చున్న రాధ నుద్దేశించి

అతనివేపేనా చూడకుండా—రెండు చేతులా ముఖం కప్పుకుని విచారించింది రాధ

మాధవరావు మౌనంగా—నడిచి—పార్వతమ్మ దగ్గరికి వెళ్ళి చూశాడు

"డాక్టరేం చెప్పారు?" అని ప్రశ్నించాడతడు

, "మనస్సుకు 'షాక్' కలిగించే సంఘటనలేవీ ఆమె ముందు పనికి రావన్నారు .నాకేదో భయంగా వుంది . "

"రాధా" అంటూ అప్యాయంగా పిల్చాడు మాధవరావు అతని పిలుపులోని ఆర్ద్రత రాధనిప్పుడు ఆవేశపూరితురాలను చేయలేదు ఆవేదన నిండిన ముఖంతో అతనివేపు చూసింది ఆమె కనుకొలకులలో విల్చిన చెమ్మను, పశ్చాత్తాపం నిండిన చూపులతో చూశాడు

"మీరేమీ అనుకోకుండావుంటే—ఒక్క విషయం అడగాలనుకుంటున్నాను ." అన్నాడు మాధవరావు తల వూపింది రాధ

"ఒకరి కొకరు దిక్కుగా తలచి—మీ రిద్దరే ఏకాంతంగా జీవిస్తున్న మీ జీవితాలను గురించి కొంత తెలుసుకోవాలని కొన్నాళ్ళనుంచి నాకు కోరికగా వుంది నీ కిష్టమయితే, చెప్పదలిస్తే—నేను వినడానికి తయారుగా వున్నాను . అందుకై—మీకు నా చేత నిలైనంత సహాయం చేయడానికి సిద్ధంగా వున్నాను "

"నేను మాత్రం ఏం చెప్పగలను?" అని నిట్టూర్చి, ఇలా అంది రాధ "వివరాలన్నీ పూర్తిగా తెలియకపోయినా-మా అమ్మ నాకు చెప్పినంతవరకూ, నాకు అర్థమయినంతవరకూ—చెప్పగలను

మీరంటున్నట్టు మేమిప్పుడు దిక్కులేని పక్షులమే చిత్తూరులో-మాఅమ్మకు అన్నగారువుంటున్నారట . చనిపోయిన మా నాన్నగారికీ, ఆయనకీ ఏదో పేచీలు వచ్చి కోర్టువరకూ వెళ్ళారట. అందువల్ల మా నాన్నగారికి ఎంతో నష్టం కలిగిందట ఆ విరోధంకొద్దీ మాకూ, చిత్తూరులోని మా మామగారికీ బంధం తెగిపోయినట్టు మా నాన్నగారు నిర్ణయించి-వాళ్ళమాటే ఈ యింట్లో మాట్లాడగూడదని చెప్పారట.... అప్పటికి నేను మూడేళ్ళ పాపని.. మామయ్యకు నాకంటే ఆరేళ్ళ పెద్దవాడైన కొడుకున్నాడట అతనిప్పుడు—నాకు సరితూగే వరుడుగా వుంటాడని అమ్మ అభిప్రాయపడుతోంది నాన్నపోయిన తర్వాత, మామయ్య కొడుక్కి నన్ను పెళ్ళిచేసి రెండు కుటుంబాల సంగమం చేకూర్చాలని అమ్మ కోరిక .. తన ఆశయం నెరవేరుతుందో లేదో నని అమ్మ బెంగ!" అని ముగించింది రాధ

మాధవరావు ఆమె మాటలువిని చిరునవ్వు నవ్వుకున్నాడు "మీ మామయ్య కొడుకుని నువ్వు కళ్ళారా చూడలేదంటున్నావు అతన్ని చేసుకోవడంలో నీ అభిప్రాయమేమిటి?"

"నా ఆత్మవాంఛకంటే అమ్మగారి ఆత్మను తృప్తిపరచడమే—నా జీవిత లక్ష్యమని నే నెప్పుడో నిశ్చయించుకున్నాను "

"అలా అయితే మీ మామయ్య కొడుకు, కురూపిగానో, కులీనుడిగానో వున్నా—అతన్ని నువ్వు చేసుకోడానికి సిద్ధపడుతున్నావన్నమాట. "

"అతనలావుండకూడదనే భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. 'మనస్సుకు తగినట్టు మాంగల్యం' అనే వాక్యం సత్యమయితే— నా ఆనందాలకు మంచిదారి ఏర్పడగలదని భావిస్తున్నాను "

ఆమె మాటలు విని నివ్వెరపోయాడు మాధవరావు రాతిగుండె, కారిన్య ప్రవర్తనగల రాధలోని నిజాయితీని గుర్తించి—ఉప్పొంగిపోయాడు

"రాధా! ఇంతవరకూ నిన్ను మగవారిని హేళన చేసే అహంకారివని అభిప్రాయపడ్డాను కాని నీ హృదయంలో ఎంతటి ఉత్తమమైన గుణవజ్రాలున్నాయి! "

తనను ఏదైనా సహాయం చేసిపెట్టమని రాధ ప్రాధేయపడుతుందని అభిప్రాయపడ్డ మాధవరావు తప్పటడుగులు వేశాడు ఆఖరికి యోచించి ఓ నిశ్చయానికి వచ్చాడు.

తెల్లవారిన తర్వాత—తను చిత్తూరువెళ్ళి రాధ మామయ్య, ఆ మామయ్య కొడుకునీ తీసుకువస్తానని—రాధ దగ్గర చెప్పినప్పుడు—ఆమె వద్దని నిరాకరించలేకపోయింది

*　　*　　*

రెండోరోజు ఉదయాన—

తల్లిగారి పూజా పునస్కారాలకు తోడునీడైపై పనులు చేసిపెడుతున్న రాధ—వీధిలో బండి ఆగిన చప్పుడువిని వీధికివచ్చి చూసింది అచ్చం—తన తల్లి పోలికేవున్న పరంధామయ్యను ఫలానా అని గుర్తించడానికి ఆమెకు అట్టేసేపు పట్టలేదు.. ఆయన టాక్సీనుండి దిగారు ఆయన వెంట మాధవరావు దిగాడు

"ఇదిగో ఈ అమ్మాయే మీ చెల్లెలు పార్వతమ్మగారి కుమార్తె....పేరు రాధ.. ..' అని పరంధామయ్యకు పరిచయంచేసి— ఆయన ఫలానా అని రాధకు చెప్పాడు .

హృదయం పుప్పొంగేలా నవ్వి— నమస్కరించిన రాధను ఆశీర్వదించారు పరంధామయ్య

రాధ కళ్ళు ఇంకెవరికోసమో వెతికాయి

అది గమనించిన మాధవరావు చిరునవ్వు నవ్వి "మీ రెవర్ని ఎదురు చూస్తున్నారో నాకు తెలుసు.... కాని, అతను మీ చూపు కిప్పుడే అందడు హఠాత్తుగా మీముందు నిలిచి తల్లినీ, కూతురినీ ఆశ్చర్యంలో ముంచేయబోతున్నాడు " అన్నాడు

మాధవరావు పరిహాసం రాధకు సిగ్గు కలిగించింది .. ముఖం దించుకుని లోపలికి వెళ్ళిపోయింది.

పార్వతమ్మ తన అన్నగారినిచూసి ఆనంద బాష్పాలు రాల్చింది . దూరమయినపోయిన బంధుత్వం మళ్ళీ పెనవేసుకో ప్రయత్నించాలని ఉబలాటపడింది పరంధామయ్య అంగీకరించారు

"అబ్బాయి రాలేదా అన్నయ్యా?" అని అడిగింది పార్వతమ్మ .

"నాతోనే వచ్చాడమ్మా " అని పరంధామయ్య అంటూన్నంతలో—మాధవరావు పరిహాస ధోరణిలో ఈలవేసి తటుక్కున ఆపాడు

"అవును అడగడం మరిచాను అబ్బాయి పేరేమిటో?" అని పార్వతమ్మ అడుగుతున్నప్పుడు—మాధవరావు చల్లగా బయటకి జారుకుని డాబా మీద తన గది చేరుకున్నాడు

"మాధవరావు" అని పరంధామయ్య చెప్పినప్పుడు—తల్లీ కూతురిద్దరూ కొయ్యబారిపోయారు

*　　*　　*

దూరపు నక్షత్రాల వెలుగును చూస్తూ ఆలోచిస్తూ—పిట్ట గోడవద్ద నిలుచున్న మాధవరావు, తన సమీపాన చేతి గాజుల గలగల శబ్దంవిని, మెల్లగా తిరిగి చూశాడు

కాఫీ గ్లాసుతో తన చెంత నిలుచుంది రాధ

ఆమె చేతిలోని కాఫీ గ్లాసును విచిత్రంగా చూశాడు మాధవరావు ...మొట్ట మొదటిసారిగా ఆమె చేతినుండి కాఫీని అందుకోబోతున్నానన్న తృప్తి అతనికి కాఫీని అందుకుని గుట గుటా త్రాగేసి "థేంక్స్" చెప్పాడు అప్పుడే ఆమె తనకేసి తీక్షణంగా చూస్తోందని గ్రహించాడు తను

అతని పెదిమల మధ్య చిరునవ్వు మెరిసింది.

"ఎందుకీ నాటకం?" అని జాలిగా ప్రశ్నించింది రాధ.

"మొదట-నేనూ నాటకంగా నడిపించాలని అనుకోలేదు అత్తయ్యా, నువ్వూ ఈ పట్టణంలో వుంటున్నారని నాకు ముందే తెలుసు కాని, మిమ్మల్ని చేరేంతవరకూ అత్తయ్య తన బాధల్ని చెప్పేంతవరకూ — మీరు ఫలానావారని తెలునుకోలేకపోయాను... తెలిసిన తర్వాత గూడా కొంత నాటకమాడాను ... ఎందుకో తెలుసా?"

"ఎందుకో?"

"నీ కోసం! "

తన జవాబుకు రాధ ముఖంలోని రంగులను చూచాయగా గుర్తించగలిగాడు, అంతటి చీకటిలోను!

రాధ అతని చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంది.. ఏదో చెప్పాలనే అనుభూతి ఆమెను వేధించింది. కాని, అలా నడుచుకోలేకపోయింది.

"బావా! . " అని ఉచ్చరించడానికి కొన్ని నిమిషాల ప్రయత్నం జరిగింది

'నేను నీ బావను కాను ఒక తరహా మడిసిని !"

అని నవ్వి రెపరెపలాడే ఆమె ముంగురులను సరిదిద్దాడు మాధవరావు. ★